

సింగరేణి అధికారులతో కలసి భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసులు

## కోర్టు ఏర్పాటుకు భవనం పరిశీలన

- సీఐఎస్ఎఫ్ క్యాంప్ కార్యాలయ భవనాలను సందర్శించిన మంచిర్యాల న్యాయమూర్తి శ్రీనివాసులు
- ప్రతిపాదనలు పంపించాలని సింగరేణి అధికారులకు సూచన

మందమర్రి, నవంబర్ 18 : మందమర్రి పట్టణంలో కోర్టు ఏర్పాటు చేసేందుకు మంచిర్యాల జిల్లా న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు శనివారం సింగరేణి అధికారులతో కలసి సీఐఎస్ఎఫ్ క్యాంప్ కార్యాలయ భవనాలను పరిశీలించారు. రాష్ట్ర హైకోర్టు ఇటీవల మందమర్రి పట్టణానికి నూతన కోర్టును మంజూరు చేసింది. దీంతో పట్టణంలో నూతనంగా కోర్టు ఏర్పాటు చేసేందుకు సింగరేణి అధికారులు, పోలీసులతో కలసి ఖాళీగా ఉన్న భవనాలను జిల్లా న్యాయమూర్తి పరిశీలించారు. సింగరేణి మందమర్రి ఏరియా నుంచి సీఐఎస్ఎఫ్ క్యాంప్‌ను ఎత్తి వేయడంతో ఆ భవనాలు, కార్యాలయాలు ఖాళీగా ఉంటున్నాయి. సీఐఎస్ఎఫ్ భవనాన్ని పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి, కోర్టు ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అందుకు ప్రతిపాదనలు పంపించాలని సింగరేణి అధికారులకు సూచించారు. జిల్లా న్యాయమూర్తి వెంట మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్, సింగరేణి ఎస్వోటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, సెక్యూరిటీ అధికారి రవి, సివిల్ ఇంజినీర్ శ్రీనివాసులు, పట్టణానికి చెందిన న్యాయవాదులు చిరంజీవి, కట్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



సంజీవరెడ్డికి కమిటీ వివరాలు అందిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు

## జీఎంను కలిసిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం కమిటీ

శ్రీరాంపూర్, నవంబర్ 18 : శ్రీరాంపూర్ ఏరియా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంతోటి నాగేశ్వర్‌రావు శనివారం జీఎం సంజీవరెడ్డిని కలిశారు. నూతన కమిటీ సభ్యులను పరిచయం చేశారు. సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీరాంపూర్ ఏరియా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు డేగల ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి నక్క సుమన్, సహాయ కార్యదర్శి అందె వెంకటేశ్, కోశాధికారి మురళీ, నాయకులు రెడపాక లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి శెట్టి శంకరయ్యను జీఎంకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలువుల ప్రవీణ్, పెద్దయ్య, ఎర్రొళ్ల శంఖర్, శ్రీనాథ్, కే శ్రీనివాస్, రవిబాబు, రాజయ్య, సందీప్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడేది కేసీఆరే

- నల్లనేల బతకాలంటే మళ్లీ సీఎంగా ఉండాలి
- కార్మికులకు హక్కులు, కోల్‌బెల్ట్ అభివృద్ధి ఘనత ఆయనదే
- చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్
- కాసిపేట-2గనిపై గేట్ మీటింగ్
- బీఆర్ఎస్ పార్టీకే మద్దతు అంటూ కార్మికుల నినాదాలు



కాసిపేట : మాట్లాడుతున్న చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్, చిత్రంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు

కాసిపేట, నవంబర్ 18 : సింగరేణిని అన్ని రకాలుగా కాపడేది సీఎం కేసీఆరేనని, సంస్థ బతకాలంటే మళ్లీ ఆయన ముఖ్యమంత్రిగా ఉండాలని చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇంక్లైన్ గని ఆవరణలో శనివారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావుతో కలిసి బాల్క సుమన్ మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలోని వారసత్వ ఉద్యోగాలు పోగొడితే, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ కారుణ్య నియామకాలు చేపట్టి, ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. సింగరేణిని అభివృద్ధి చేసిన ఘనత ఆయనదేనని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ రాకముందు సింగరేణి ఎలా ఉండేనో కార్మికులు ఆలోచించాలని కోరారు. సంస్థ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. సింగరేణిని గ్లోబల్ ఆర్గనైజేషన్ చేయాలని, భవిష్యత్‌లో అత్యధికంగా కార్మికుల సంఖ్య పెంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సింగరేణిని (49 శాతం వాటా) కాంగ్రెస్ హయాంలో కేంద్రానికి అప్పగించారని విమర్శించారు. గడ్డం వెంకటస్వామి కుటుంబ హయాంలోనే సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కేంద్రానికి ఆ వాటాను కట్టబెట్టారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఎప్పుడైనా జై తెలంగాణా అన్నాడా.., కార్మికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. టికెట్లు అమ్ముకునే ఆయనకు, కాంగ్రెస్‌కు తెలంగాణను అప్పగిస్తే రాష్ట్రాన్ని ముంచుతారని విమర్శించారు. నెల రోజుల ముందు వచ్చి వివేక్, వినోద్ డబ్బు సూటుకేసులు పెట్టి, అందరిని కొంటున్నారని ఆరోపించారు. సింగరేణిలో బావుల వేలం వేస్తే వ్యాపారులుగా ఉన్న వివేక్‌లాంటి వాళ్లకు లాభమని చూస్తున్నారని, కానీ కార్మికులకు నష్టమని తాము అడ్డుకుంటున్నామని గుర్తుచేశారు. సింగరేణిపై ఏ మాత్రం అవగాహన లేని వివేక్‌ను చిత్తుగా ఓడించాలని కార్మికులను కోరారు. కాంగ్రెస్‌కు ఓటువేస్తే సింగరేణిని ముంచిన వారమవుతామని పేర్కొన్నారు. కార్మికులంతా సంఘాలకు అతీతంగా బీఆర్ఎస్‌కు మద్దతుగా చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనతో పాటు దుర్గం చిన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సింగరేణితో అందరిదీ పేగు బంధమన్నారు. కార్మికుల తరుపున గొంతునై నినదిస్తూ ఏజెంట్‌గా సేవ చేస్తానని, పేద బిడ్డనైన తనకు మద్దతు ఇచ్చి, పెట్టుబడిదారి వివేక్‌ను చిత్తుగా ఓడించాలని కోరారు. కాగా, చెన్నూర్, బెల్లంపల్లిలో ఎమ్మెల్యేలుగా బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యను గెలిపించుకుంటామని కార్మికులు నినాదాలు చేస్తూ మద్దతు తెలిపారు.

### కార్మికుల హక్కుల సాధన కేసీఆర్‌తోనే : టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు..

కోల్ ఇండియాలో కూడా లేని 16 డిమాండ్లు సింగరేణిలో సాధించుకున్నామని, అది సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావు పేర్కొన్నారు. మిగిలావి కూడా సాధించుకుందామని తెలిపారు. కార్మికులకు పెర్క్ ట్యాక్స్ కట్టకుండా చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ కృషితోనే కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు అన్ని రకాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. 32 శాతం లాభాల వాటా తీసుకున్నామన్నారు. అందరం బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని, తాము చేసిన పనులు, సేవలను గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు బీఆర్ఎస్‌లో చేరారు. కాగా, వారికి విప్ సుమన్ గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు విప్ సుమన్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్, రీజనల్ సెక్రటరీ వో రాజశేఖర్, ఏరియా కార్యదర్శి వొడ్నాల రాజన్న, పెంద్రం రాజరెడ్డి, వెంకటరమణ, పిట్ కార్యదర్శి కారుకూరి తిరుపతి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సారంగపాణి, గోపాల కృష్ణ, సెగ్గం శ్రీనివాస్, కొత్తపల్లి ఉదయ్, జాడి శివ, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



కాసిపేట : బీఆర్ఎస్‌లో చేరిన కార్మికులకు కండువా కప్పుతున్న బాల్క సుమన్

### దుర్గామాత ఆలయంలో పూజలు..

మందమర్రి, నవంబర్ 18 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని కేకే-1 సీఎచ్‌పీ ఆవరణలో గల దుర్గామాత ఆలయంలో పార్టీ నాయకులతో కలసి విప్ బాల్క సుమన్ పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారి నర్సింగ్ భవాని, భక్తులు విప్ సుమన్‌ను శాలువాలతో సన్మానించారు. ఎన్నికల్లో విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, నాయకులు మేడిపల్లి మల్లేశ్, బండారి సూరిబాబు, సీపెల్లి సాగర్, దూడపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలోనే ప్రశాంతత

- పట్టాలు ఇచ్చాం.., మిగలిన వారికి కూడా ఇస్తాం..
- సింగరేణి ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటున్న కేసీఆర్
- అందుబాటులో ఉండే వారికి ఓటు వేయాలి
- మంచిర్యాల నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే దివాకర్‌రావు
- శ్రీరాంపూర్ 5, 16, 17 వార్డు పరిధిలో బహిరంగ సభ

శ్రీరాంపూర్, నవంబర్ 18 : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే ప్రజలకు ప్రశాంతత ఉంటుందని, అభివృద్ధి జరుగుతుందని మంచిర్యాల నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. నస్పూర్ శ్రీరాంపూర్ ఏరియా 5వ వార్డు, 16, 17 వార్డు పరిధి ఆర్కే-6 గుడిసెల ప్రాంత ప్రజలతో వార్డు కౌన్సిలర్లు బౌతు లక్ష్మి, వార్డు అధ్యక్షుడు రఫీక్‌ఖాన్, గుంట జగ్గయ్య ఆధ్వర్యంలో శనివారం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకర్‌రావు మాట్లాడారు. ఆర్కే-6 గుడిసెలు సింగరేణి స్థలంలో నివాసం ఉండే 3వేల కుటుంబాలకు సీఎం కేసీఆర్ పట్టాలు కల్పించారని చెప్పారు. 5వ వార్డు పరిధిలోని నివాసులకు కూడా ఎన్నికల తర్వాత విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, పట్టాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణాలో హ్యాట్రిక్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. గనుల ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అభ్యర్థి పీఎస్ఆర్ బ్యాంకులకు రూ.800 కోట్లు ఎగనామం పెట్టాడని, పేకాట క్లబ్ పెట్టి వందల కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నాడని ఆరోపించారు. గెలవకముందే వారానికోరోజు ఇక్కడ ఉండే ఆయన, ప్రజలకు ఏం చేస్తారని, ఎలా అందుబాటులో ఉంటాడో ఆలోచించాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపెల్లి ప్రభాకర్, పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్ రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షులు అన్నయ్య, మల్లారెడ్డి, కేంద్ర చర్చల ప్రతినిధి ఏనుగు రవీందర్‌రెడ్డి, ఏరియా చర్చల ప్రతినిధి పెట్టం లక్ష్మణ్, కౌన్సిలర్లు పూదరి కుమార్, వంగ తిరుపతి, బేర సత్యనారాయణ, నాసర్, నాయకులు నడిపెల్లి విజీత్ రావు, గుమ్మడి శ్రీనివాస్, శివారెడ్డి, లాటుకూరి రాయలింగు, కొండపర్తి శంకర్, వేల్పుల రవీందర్, పెర్క సత్తయ్య, ఐలయ్య, దగ్గుల మధు, కాటం రాజు, మహేందర్, కోటిలింగం, చెవుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంచిర్యాల నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు